VEGA JEWELLERS
దివిలోనైనా... భువిలోనైనా.. వేగ తోడుంటే
వివాహం వైభోగం అవుతుంది.
ఆంధ్రప్రదేశ్ | తెలంగాణ | USA
follow us vegajewellers


కలం కౌంటర్
KALAM COUNTER TELUGU DAILY
తెలుగు దినపత్రిక
సంపుటి : 9 సంచిక : 246
పేజీలు : 4 వెల రూ.4/-
Circulated by : Krishna, Guntur, Prakasam, Nellore, West Godavari, Khammam, Hyderabad, Chittor
బుధవారం 11 ఫిబ్రవరి 2026

# కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ తో భేటీ అయిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు





**ఢిల్లీ,కలంకౌంటర్ :** రాష్ట్రంలోని వివిధ రైల్వే ప్రాజెక్టుల పూర్తి, కొత్త రైలు మార్గాలు, సర్వీసులు నడపాలని విజ్ఞాపన పత్రం ఇచ్చిన సీఎం ఇటీవల బడ్జెట్టులో ప్రకటించిన హైదరాబాద్-బెంగళూరు, హైదరాబాద్-చెన్నై, చెన్నై-బెంగళూరు హై స్పీడ్ రైల్ కారిడార్ల గురించి భేటీలో ప్రస్తావన. ఏపీని టచ్ చేస్తూ వెళ్లే మూడు హై స్పీడ్ రైల్ కారిడార్లను ప్రకటించడంపై కేంద్రానికి ధన్యవాదాలు తెలిపిన ముఖ్యమంత్రి. బెంగళూరు-చెన్నై హై స్పీడ్ రైల్ కారిడారును తిరుపతిని కనెక్ట్ చేసేలా చూడాలని కేంద్ర మంత్రిని కోరిన సీఎం చందబాబు. దక్షిణ కోస్తా రైల్వే జోన్ కార్యకలాపాలు ఏప్రిల్ 1 నుంచి ప్రారంభమయ్యేలా గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేయాలని కోరిన సీఎం తాడిపత్రి నుంచి ముంబై జేఎన్ పీటీ పోర్టుకు అరటి ఎగుమతులకు వీలుగా 50 శాతం రాయితీపై ఖాళీ రీఫర్ కంటైనర్లు కేటాయించాలన్న ముఖ్యమంత్రి విజయవాడ, విశాఖ, తిరుపతి, అమరావతిలలో గ్రీన్ ఫీల్డ్ మెగా కోచింగ్ టెర్మినళ్లు ఏర్పాటు చేయాలని కోరిన సీఎం ఉత్తర- దక్షిణ భారత్ కలిపేలా ఇటార్సీ-విజయవాడ మధ్య ప్రత్యేక సరకు రవాణా కారిడార్ ఏర్పాటుకు సహకారం అందించాలన్న ముఖ్యమంత్రి ఏపీలోని పోర్టులను అను-సంధానిస్తూ విజయవాడ మీదుగా ఖరగ్ పూర్- చెన్నై మధ్య ఈస్ట్ కోస్ట్ ఫ్రైట్ కారిడార్ ఏర్పాటు చేయాలని కోరిన సీఎం రాయలసీమ సహా గిరిజన ప్రాంతాలను కనెక్టు చేసేలా వివిధ కొత్త రైల్వేమార్గాల ప్రతిపాదనల్ని ఆమోదించాలని విజ్ఞప్తి విశాఖ-విజయవాడల మధ్య హైస్పీడ్, విజయవాడ-కర్నూలు మధ్య సెమీ హైస్పీడ్, తిరుపతి-చిత్తూరు మధ్య హైస్పీడ్ లింక్ కారిడార్ మంజూరు చేయాలని కోరిన సీఎం హైదరాబాద్- శ్రీశైలం- మార్కాపురం కొత్త రైల్వే లైన్ ద్వారా శ్రీశైల పుణ్యక్షేత్రానికి కనెక్టివిటీని పెంచాలని విజ్ఞప్తి చేసిన సీఎం. తిరుపతి మీదుగా విజయవాడ-బెంగుళూరు మధ్య వందేభారత్ సర్వీసును నడపాలని కోరిన ముఖ్యమంత్రి చంద్రబాబు వివిధ ఎక్స్ ప్రెస్ రైళ్లకు కుప్పంలో స్టాపింగ్ ఇవ్వటంతో పాటు రైలు బోగీ నిర్వహణ టెర్మినల్ ఏర్పాటు చేయాలని రైల్వే మంత్రికి విజ్ఞప్తి





సేవారత్న అవార్డు గ్రహీతకు శుభాకాంక్షలు



ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ
సేవా & ఆధ్యాత్మిక కమిటీ చైర్మన్...
మా మిత్రులు... స్నేహశీలి...
శ్రీ బండారు చంద్రశేఖర్ గారు
చేసిన సేవల్ని గుర్తించి
వాసవి పెనుగొండ లో
ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ
రాష్ట్ర అధ్యక్షుడు
శ్రీ చిన్ని రామ సత్యనారాయణ గారు
సేవా రత్న అవార్డును ఇచ్చిన
సందర్భంగా శుభాకాంక్షలు

శ్రీ బండారు చంద్రశేఖర్ గారు
చైర్మన్ : సేవా & ఆధ్యాత్మిక కమిటీ
చైర్మన్ : ఆర్యవైశ్య మహాసభ
ఫౌండర్ & చైర్మన్ : బండారు ఫౌండేషన్, విజయనగరం
ప్రెసిడెంట్ : ఆర్యవైశ్య ఆఫీషియల్స్ & ప్రొఫెషనల్ అసోసియేషన్ (అవోపా), విజయనగరం జిల్లా
సెక్రటరీ : శ్రీ అయోధ్య బాలక్ రామ్ మందిర్ ట్రస్ట్ విజయనగరం



మిత్ర బృందం
విజయనగరం జిల్లా

అశ్రునివాళి



కీ॥శే॥ శ్రీమతి జవ్వాజి మంగతాయారమ్మ గారు
W/O. జవ్వాజి దేవేంద్రరావు (గాంధీ)
సలహా సంఘం చైర్మన్ : శ్రీ కన్యకా పరమేశ్వరి దేవస్థానం
మరియు పట్టణ వైశ్య సంఘం,
గుడివాడ

సంస్కృతీ, సాంప్రదాయాలకు పెద్ద పీట వేసి... ఎందరికో ఆదర్శంగా నిలిచిన...
మా అందరి హృదయాలలో చిరస్థాయిగా నిలిచిన మీ మరణం మాకు తీరనిలోటు...
మీ మధుర స్మృతులు, జ్ఞాపకాలు మా మదిలో పదిలం... దివికేగిన మీ పవిత్ర ఆత్మకు
శాంతి కలగాలని భగవంతుడిని ప్రార్థిస్తూ... అశ్రునయనాలతో....

శ్రీ కన్యకా పరమేశ్వరి దేవస్థానం మరియు పట్టణ వైశ్య సంఘం - గుడివాడ

| | | |
|---|---|---|
| దుడ్డు వెంకటేశ్వరరావు (చిన్న)<br>గౌరవ అధ్యక్షులు | జవ్వాజి గంగరాజు<br>అధ్యక్షులు | నారాయణ మురళీకృష్ణ<br>ప్రధాన కార్యదర్శి |
| సముద్రాల వెంకట జగ్గారావు<br>అదనపు కార్యదర్శి | టంగుటూరి వెంకట సుబ్బారావు<br>కోశాధికారి | అయితా గోపాలకృష్ణ<br>అదనపు కోశాధికారి |
| మండల మురళీ మోహన్<br>ఆర్గనైజింగ్ సెక్రటరీ | మాటూరి శ్రీనివాసరావు<br>ఆర్గనైజింగ్ సెక్రటరీ | శేగు వెంకట నాగేశ్వరరావు<br>ఆర్గనైజింగ్ సెక్రటరీ |

పాలకవర్గం మరియు కార్యవర్గం

# అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలకు కట్టుదిట్టమైన భద్రత - స్పీకర్ అయ్యన్నపాత్రుడు

**అమరావతి,కలంకౌంటర్ :** బుధవారం నుండి మొదలయ్యే ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు సజావుగా సాగేందుకు కట్టుదిట్టమైన బధ్రతా ఏర్పాట్లు చేయాలని శాసన సభాపతి చింతకాయల అయ్యన్న పాత్రుడు పోలీస్ శాఖ అధికారులను ఆదేశించారు. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం కానున్న నేపధ్యంలో మంగళవారం అసెంబ్లీలో పోలీస్ అధికారులతో శాంతి,భద్రతల ఏర్పాట్లపై పోలీస్ ఉన్నతాధికారులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రశాంత వాతావరణంలో బడ్జెట్ సమావేశాలు కొనసాగేలా పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లను చేయాలని డి.జి.పి.హరీష్ కుమార్ గుప్తను ఆదేశించారు. సభ్యులు బస చేసే ప్రాంతాలు మొదలు సమావేశాలకు వారు హాజరు అయ్యేంత వరకూ పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని,వారి రాకపోకలకు ఎటువంటి ట్రాఫిక్ అంతరాయం లేకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అంతేగాక అసెంబ్లీకి వచ్చే అన్ని మార్గాల్లో ట్రాఫిక్ కు అంతరాయం లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని చెప్పారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని ఎక్కడా ఇబ్బందులు తలెత్తకుండా తగిన చర్యలు తీసుకోవాలని చెప్పారు. సచివాలయం చుట్టూ ఖాళీ ప్రాంతం ఎక్కువగా ఉన్న నేపథ్యంలో నాలుగు వైపులా పటిష్టమైన పోలీస్ బందో బస్తుతో



పాటు అధునాతన సమాచార,సాంకేతిక వ్యవస్థతో పటిష్టమైన నిఘా ఏర్పాట్లు చేయాలన్నారు. ఎటువంటి ఏమరపాటు లేకుండా ఎంతో అప్రమత్తంగా పోలీస్ అధికారులు,సిబ్బంది బందో బస్తు విధులను నిర్వహించాలని స్పీకర్ అయ్యన్నపాత్రుడు పోలీస్ అధికారులకు సూచించారు. ఈసమావేశంలో ఉప సభాపతి కె.రఘురామ కృష్ణ రాజు,డిజిపి హరీశ కుమార్ గుప్త, అసెంబ్లీ సెక్రటరీ జనరల్ సూర్యదేవర ప్రసన్నకుమార్ ఇతర పోలీస్ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# మన మిత్ర వాట్సాప్ ప్లాట్‌ఫారంతో రైతులకు వేగవంతమైన, పేపర్‌లెస్ సేవలు - మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు

**అమరావతి,కలంకౌంటర్ :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రైతులకు వేగవంతమైన, పారదర్శకమైన మరియు పేపర్‌లెస్ సేవలు అందించాలనే ఉద్దేశంతో ప్రారంభించిన “మన మిత్ర” వాట్సాప్ ఆధారిత గవర్నెన్స్ ప్లాట్‌ఫారంలో ఆంధ్రప్రదేశ్ మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్టు (APMIP)ను ఏర్పాటు చేయడం ద్వారా రైతులకు మరింత సులభమైన సేవలు అందుబాటులోకి వచ్చాయని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. రైతులు తమ మొబైల్ ఫోన్ ద్వారా 9552300009 నంబర్‌కు వాట్సాప్‌లో Hi పంపి, ఉద్యానవన శాఖ (APMIP)ను ఎంపిక చేసుకొని సబ్సిడీ కోసం నమోదు, దరఖాస్తు స్థితి తెలుసుకోవడం, గ్రీవెన్స్ నమోదు మరియు నాన్-సబ్సిడీ చెల్లింపులు వంటి కీలక సేవలను ఇంటి నుంచే పొందవచ్చని ఆయన పేర్కొన్నారు.



హార్టికల్చర్ శాఖలో రైతులకు అందుతున్న సేవలు మరింత సులభతరంగా మారాయని, డ్రిప్ ఇరిగేషన్, స్ప్రింక్లర్ సిస్టమ్‌లు, సోలార్ పంపులు వంటి ఇరిగేషన్ పరికరాలను ఆన్లైన్‌లో బుక్ చేసుకునే సౌకర్యంతో పాటు నగదు చెల్లింపులు కూడా సురక్షితంగా ఇంటి నుంచే చేయగల అవకాశాన్ని ప్రభుత్వం కల్పించిందన్నారు. ఈ డిజిటల్ సేవల వల్ల రైతుల సమయం, ఖర్చు రెండూ ఆదా అవుతాయని, పారదర్శకత పెరుగుతుందని తెలిపారు. మన మిత్ర ప్లాట్‌ఫారం వినియోగం రైతుల్లో మరింత విస్తరించేలా విస్తృత ప్రచారం చేయాలని అధికారులను ఆదేశించారు. కూటమి ప్రభుత్వం రైతుల అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతోందని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీసుకుంటున్న దూరదృష్టి నిర్ణయాలు గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు బలాన్నిస్తూ మంచి ఫలితాలు ఇస్తున్నాయని స్పష్టం చేశారు.

# కేంద్ర మంత్రి తో ముఖ్యమంత్రి భేటీ






**ఢిల్లీ,కలంకౌంటర్ :** రాష్ట్రంలో వ్యవసాయం సహా అనుబంధ రంగాల అభివృద్ధికి తీసుకుంటున్న చర్యలపై కేంద్రమంత్రితో చర్చించిన సీఎం చంద్రబాబు. సేంద్రీయ సాగుపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిన అంశాన్ని భేటీలో శివరాజ్ సింగ్ చౌహన్ దృష్టికి తీసుకెళ్లిన ముఖ్యమంత్రి. పి ఎం ప్రణామపథకం కింద కమ్యూనిటీ మేనేజ్డ్ నేచురల్ ఫార్మింగ్ ను విస్తరించడానికి నిధులు విడుదల చేయాలని కోరిన సీఎం చంద్రబాబు. రసాయన ఎరువుల వాడకం తగ్గించడం వల్ల ఇచ్చే ప్రోత్సాహకాలను ఇవ్వాలని వినతి. 2024-25 సంవత్సరానికి గాను చెందిన రూ.216 కోట్లు ఇవ్వాలని ముఖ్యమంత్రి విజ్ఞప్తి. 2024-25 సంవత్సరంలో సాగులో రసాయనాల వినియోగం 2.28 శాతం మేర తగ్గించామన్న సిఎం రాష్ట్ర వ్యాప్తంగా సేంద్రీయ సాగును ప్రోత్సహిస్తున్నామని... ఇప్పటి వరకు 18 లక్షల మంది రైతులు 8 లక్షల హెక్టార్లల్లో సేంద్రీయ సాగుకు మొగ్గు చూపుతూ సమ్మతి తెలిపారని కేంద్ర మంత్రికి తెలిపిన సీఎం చంద్రబాబు ఆంధ్రప్రదేశ్‌లో కొబ్బరి సాగు అభివృద్ధి చేయడానికి రూ. 200 కోట్ల మేర సాయం చేయాలని కేంద్రాన్ని కోరిన ముఖ్యమంత్రి. కోకోనట్ ప్రాసెసింగ్ పార్క్ ఏర్పాటు, కర్ణాటక తరహాలో మోడ్రన్ టెండర్ కోకోనట్ మార్కెట్ల ఏర్పాటు, కొబ్బరి రైతులకు ఆధునాతన పద్ధతులపై ట్రైనింగ్, నర్సరీల విస్తరణకు సహకరించాలని కోరిన చంద్రబాబు కొబ్బరి రైతులకు లాభం చేకూర్చేలా... సుమారు 15 వేల మందికి ఉపాధి కలిగించేలా ప్రాసెసింగ్ పార్క్, మోడ్రన్ టెండర్ కోకోనట్ మార్కెట్లు పని చేస్తాయని వెల్లడి. పర్ డ్రాప్ మోర్ క్రాప్ పథకం పెండింగ్ లో ఉన్న రూ.695 కోట్లు విడుదల చేయాలని కేంద్ర మంత్రిని కోరిన సీఎం చంద్రబాబు ప్రైస్ డెఫిషియన్సీ పేమెంట్ సిస్టం కింద 2025-26 సీజన్‌లో తోతాపూరి మామిడికి కేంద్ర వాటాగా ఇవ్వాల్సిన రూ.100 కోట్ల సాయాన్ని విడుదల చేయాలని కోరిన ముఖ్యమంత్రి. కేంద్రం ఇవ్వాల్సిన వాటాను కూడా ఇప్పటికే తోతాపూరి మామిడి రైతులకు చెల్లింపులు జరిపిన రాష్ట్ర ప్రభుత్వం. ధరలు పడిపోవడంతో ఇబ్బందులు పడ్డ తోతాపూరి మామిడి రైతులకు కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాల వాటాను కలిపి మొత్తంగా రూ.200 కోట్ల చెల్లింపులు జరిపిన ఏపీ ఏపీలో మఖానా డెవలప్మెంట్ బోర్డు ఏర్పాటు చేయాలని కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రిని కోరిన ముఖ్యమంత్రి. ఎపిలో కొల్లేరు సరస్సు ప్రాంతంలో 50 వేల ఎకరాల్లో మఖానా సాగుకు అనుకూల వాతావరణం ఉందని..అవసరమైన ప్రోత్సాహకాలు ఇవ్వాలని కోరిన సిఎం.

# ఢిల్లీ పర్యటనలో భాగంగా కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్‌తో ముఖ్యమంత్రి చంద్రబాబు భేటీ

- ఆంధ్రప్రదేశ్‌లోని వివిధ సాగునీటి ప్రాజెక్టులకు అనుమతులు, ఆర్థిక సాయంపై విజ్ఞప్తి





**ఢిల్లీ,కలంకౌంటర్ :** రాష్ట్ర ప్రయోజనాలు, రైతుల భవిష్యత్, తాగునీటి భద్రతకు ఇవి ఎంతో ముఖ్యమని వివరించిన సీఎం వివిధ ప్రాజెక్టులకు కేంద్ర సాయంపై పెండింగ్‌లో ఉన్న అంశాలతో పాటు, అంతర్రాష్ట్ర నీటి వివాదాల పరిష్కారంపైనా సవివరంగా చర్చించిన ముఖ్యమంత్రి

**భేటీలో ముఖ్యమంత్రి ప్రస్తావించిన అంశాలు :** పోలవరం ప్రాజెక్టుకు సంబంధించి స్టాప్ వర్క్ ఆర్డర్ శాశ్వతంగా ఎత్తివేసేలా నిర్ణయం తీసుకోవాలి ఈ ఆర్డర్ కారణంగా ప్రాజెక్టు అమలులో అవరోధాలు ఏర్పడుతున్నాయి పోలవరం కుడి, ఎడమ ప్రధాన కాలువల సామర్థ్యం పెంపు కారణంగా పెరిగిన వ్యయాన్ని రీయింబర్స్‌మెంట్ చేయాలి పోలవరం ప్రాజెక్టు ఫేజ్--IIకి ఆర్థిక సహాయం అందించాలి... ఫేజ్--IIలో భూసేకరణ, పునరావాసం, రక్షణ కట్టలు వంటి పనులు చేపట్టాల్సి ఉంది వీటికి అదనంగా సుమారు రూ.32,000 కోట్ల నిధులు అవసరం గోదావరి వరద జలాలను వర్షాభావ ప్రాంతాలకు తరలించే లక్ష్యంతో పోలవరం--నల్లమలసాగర్ లింక్ ప్రాజెక్టుకు ప్రతిపాదనలు... తాగునీరు, సాగునీరు, పరిశ్రమల అవసరాలు తీర్చే కీలక ప్రాజెక్టు జాతీయ నదుల అనుసంధాన విధానంలో భాగంగా ఈ ప్రాజెక్టుకు అనుమతులు మంజూరు చేసి, సాంకేతిక--ఆర్థిక సాయం ఇవ్వాలని విజ్ఞప్తి ఆంధ్రప్రదేశ్-ఒడిశా మధ్య వంశధార నీటి వివాదాన్ని పరిష్కరించాలి వంశధార నీటి వివాద ట్రిబ్యునల్ (వీడబ్ల్యుడీటీ) తుది నివేదిక గెజెట్‌లో ప్రచురించాలి ట్రిబ్యునల్ నివేదికను వెంటనే గెజెట్‌లో ప్రచురించి, వంశధారపై నిర్మించ తలపెట్టిన నేరడి బ్యారేజ్ నిర్మాణానికి మార్గం సుగమం చేయాలి గోదావరి జలాల పంపకంపై ఏపీ-తెలంగాణ మధ్య వివాదం కొనసాగుతోంది నదీ జలాల పంపకం కోసం గోదావరి నీటి వివాదాల ట్రిబ్యునల్‌ను తక్షణమే ఏర్పాటు చేయాలి ఎగువ కృష్ణాపై ఆల్మట్టి డ్యామ్ ఎత్తు పెంపునకు కర్ణాటక ప్రభుత్వం చేపట్టిన చర్యలపై అభ్యంతరం ఆల్మట్టి డ్యామ్ ఎత్తును పెంచడం వల్ల ఆంధ్రప్రదేశ్‌కు వచ్చే దిగువ ప్రవాహ జలాలపై తీవ్ర ప్రభావం ఉంటుంది.

# కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ తో ముఖ్యమంత్రి చంద్రబాబు భేటీ.

**ఢిల్లీ,కలంకౌంటర్ :** స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న స్వచ్ఛాంధ్ర కార్యక్రమాలను కేంద్ర మంత్రికి వివరించిన సీఎం చంద్రబాబు. వేస్ట్ మేనేజ్మెంట్, జీరో ల్యాండ్ ఫిల్ స్టేట్ గా ఏపీని తీర్చిదిద్దేందుకు తీసుకున్న చర్యలను ఖట్టర్ దృష్టికి తీసుకెళ్లిన ముఖ్యమంత్రి. స్వచ్ఛ భారత్ మిషన్ (అర్బన్) 2.0" కింద రూ. 276 కోట్ల ఖర్చుతో జీరో ల్యాండ్ ఫిల్ స్టేట్ కు కార్యాచరణ రూపొందించినట్టు చెప్పిన సీఎం చంద్రబాబు. స్వచ్ఛ భారత్ మిషన్-2.0లో భాగంగా కేంద్ర వాటా కింద రూ. 105 కోట్లు మంజూరు చేయాలని కేంద్ర మంత్రి ఖట్టర్ ను కోరిన ముఖ్యమంత్రి



# కర్లపాటి సేవలు ఆదర్శప్రాయం - తన్నీరు నాగేశ్వరరావు



**జగ్గయ్యపేట,కలంకౌంటర్ :** గత రెండున్నర దశాబ్దాలుగా జగ్గయ్యపేట ప్రాంతంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న కర్రపాటి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు వెంకట శ్రీనివాసరావు అభినందనీయులని వైఎస్ఆర్ సీపీ జగ్గయ్యపేట నియోజకవర్గ ఇన్చార్జ్ తన్నీరు నాగేశ్వరావు అన్నారు. ఇటీవల రెండు ప్రతిష్టాత్మక గుర్తింపులు పొందిన సందర్భంగా కర్లపాటిని ట్రస్ట్ కార్యాలయంలో శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ట్రస్టు నాణ్యత నిర్వహణ వ్యవస్థకు ఐ ఎస్ ఓ గుర్తింపు, అంబుడ్స్ పర్సన్ ఎంజి నరేగా గా విశిష్ట సేవలు అందించి మెరిటోరియస్ అవార్డును పొందిన నేపథ్యంలో కర్లపాటిని ఆయన అభినందించారు. ఈ సందర్భంగా తన్నీరు మాట్లాడుతూ సామాజిక సేవారంగంలో శ్రీనివాస్ చేస్తున్న సేవలు ఆదర్శప్రాయమని ప్రజల హక్కుల పరిరక్షణకు ఆయన చేస్తున్న కృషి ప్రశంసనీయమన్నారు. ఈ సందర్భంగా కర్లపాటి మాట్లాడుతూ ఈ గుర్తింపు వ్యక్తిగత గౌరవంగా కాకుండా సమాజ సేవకు ప్రజా సేవకు దక్కిన గుర్తింపుగా భావిస్తున్నానని అన్నారు. తన్నీరు నాగేశ్వరావుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ట్రస్ట్ కు లభించిన ఐ ఎస్ ఓ సర్టిఫికేషన్ తమ బాధ్యతను మరింత పెంచిందని ఇది నాణ్యత, పారదర్శకత , ప్రజల పట్ల జవాబుదారీతనంతో ముందుకు సాగాలని స్పష్టమైన దిశను చూపించిందన్నారు. అంబుడ్స్ పర్సన్ గా లభించిన అవార్డు తాను చేసిన పనికి మాత్రమే కాదని గ్రామీణ ప్రజల హక్కుల పరిరక్షణ కోసం పనిచేస్తున్న ప్రతి ఒక్కరికి అందించిన గౌరవంగా భావిస్తున్నానీ తెలిపారు. రాజకీయాల కతీతంగా ప్రభుత్వాలతో కలసి ప్రజల కోసం పని చేయాలన్నదే తమ సిద్ధాంతమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ప్రతినిధులు కర్లపాటి రాజారావు రాయపూడి వెంకటేశ్వరరావు, నాయకులు నరసింహారెడ్డి, బెడడం సత్యనారాయణ పఠాన్ ఫిరోజ్ ఖాన్ పలువురు పాల్గొని కర్లపాటిని అభినందించారు.

# మాజీ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు మోపిదేవి మండలం కొక్కిలిగడ్డలో పర్యటన

- రాయన గోపాలకృష్ణను పరామర్శించిన సింహాద్రి
- పాల్గొన్న పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు



**మోపిదేవి,కలంకౌంటర్ :** ఇటీవల అనారోగ్యానికి గురై ఆసుపత్రిలో చికిత్స చేయించుకుని ప్రస్తుతం ఇంటి వద్ద కోలుకుంటున్న రాయన గోపాలకృష్ణను మాజీ ఎమ్మెల్యే, వైయస్సార కాంగ్రెస్ పార్టీ అవనిగడ్డ నియోజకవర్గం సమన్వయకర్త, రాష్ట్ర రైతు విభాగం రీజనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ సింహాద్రి రమేష్ బాబు మంగళవారం పరామర్శించారు. మోపిదేవి మండలం, కొక్కిలిగడ్డ గ్రామానికి చెందిన రాయన గోపాలకృష్ణ ఇంటికి వెళ్లి ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మోపిదేవి మండలం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గరికపాటి వెంకటేశ్వరరావు(బుల్లి), వైఎస్ఆర్సీపీ నియోజకవర్గ పంచాయతీరాజ్ విభాగం అధ్యక్షులు బండారి సూరిబాబు, వైఎస్ఆర్సీపీ కొక్కిలిగడ్డ, బొబ్బర్లంక, కే.కొత్తపాలెం గ్రామ పార్టీ అధ్యక్షులు వరుసగా రాయన సత్యనారాయణ, యంమ్ అరవింద్, టి. కృష్ణ, వైఎస్ఆర్సీపీ నాయకులు మీసాల చిట్టిబాబు, కేసాని సుబ్రమణ్యం, కేసాని భవాని, కేసాని బుల్లియ్య, రాయన రాంబాబు, అనిశెట్టి బాబురావు మరియు పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక గ్రామస్థులు, తదితరులు పాల్గొని గోపాలకృష్ణ గారిని పరామర్శించారు.

# నేడు సుఫల రైతు పాదయాత్ర



**మోపిదేవి,కలంకౌంటర్ :** నేడు మండల కేంద్రమైన మోపిదేవి నుండి సుఫలరైతు పాదయాత్ర చేపట్టనున్నట్టు సేవ్ వ్యవస్థాపక అధ్యక్షుడు విజయ రామ్ తెలిపారు. మోపిదేవి లో ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో విజయ రామ్ మాట్లాడుతూ మనమట్టి మన పంట మన ఆరోగ్యం మన భూమి పరిరక్షణ ఆరోగ్య పరిరక్షణ కోసం తదుపరి తరాలవారికి వ్యవసాయం విలువ తెలపడానికి వ్యవసాయం చేయువారికి ఆదాయము మరియుఆరోగ్యము పెంపొందించడానికి వ్యవసాయంలో ఉపాధి అవకాశాలు పెరగాలని సంకల్పము తో ఈ సుఫల రైతు పాదయాత్రపాల్గొనేందుకు శ్రీశ్రీశ్రీ త్రిదండి రామానుజ చిన జీయర్ స్వామి పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమం మోపిదేవి శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వద్ద నుండి ఉదయం 8:30కు పాదయాత్ర ప్రారంభం అవుతుందని తెలిపారు. ఈ పాదయాత్ర నడిమి లంక, కోసురు వారిపాలెం, మేళ్లమర్తి లంక , మీదగా సుమారు 8 కిలోమీటర్లు పొడవునా పాదయాత్ర జరుగుతుందని అయోధ్యలోని కోనేరు కరుణాకర్ వ్యవసాయ క్షేత్రం వరకు ఈ పాదయాత్ర జరుగుతుందని తెలిపారు. ఈ పాదయాత్రలో భూసంరక్షకులు గో ఆధారిత రైతులు పెద్ద ఎత్తున పాల్గొనాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గో ఆధారిత రైతులు కోనేరు కరుణాకర్ మల్లికార్జునరావు గో సంరక్షకులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో 216 పారా లీగల్ వాలంటీర్ పోస్టులు మంజూరు

- గౌరవ వేతనం చెల్లింపుల కోసం రూ. 5.91 కోట్లు మంజూరు
- న్యాయశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ వెల్లడి



**అమరావతి,కలంకౌంటర్ :** రాష్ట్రవ్యాప్తంగా న్యాయశాఖలో 216 పారా లీగల్ వాలంటీర్ పోస్టులు మంజూరు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ తెలిపారు. మంగళవారం అమరావతిలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పారా లీగల్ పోస్టులు మంజూరు విషయాన్ని మంత్రి వెల్లడించారు. రాష్ట్రంలో ఉన్న ప్రతి పోలీస్ సర్కిల్ కి ఒక పారా లీగల్ వాలంటీర్ పోస్టు ప్రకారం, మొత్తం 216 పారా లీగల్ వాలంటీర్ పోస్టులు మంజూరు చేస్తూ ఉత్తర్వు లు జారీ చేయడం జరిగిందన్నారు. పిల్లల మిస్సింగ్ కేసులు, వారిపై జరిగే అఘాయిత్యాలకు సంబంధించిన కేసులలో పోలీసులకు, న్యాయసేవా సంస్థలకు సహాయకులుగా పారా లీగల్ పోస్టులలో వాలంటీర్ లుగా ఉన్నవారు విధులు నిర్వహిస్తారని తెలిపారు. వీరికి రోజుకు రూ.750 రూపాయల ప్రకారం గౌరవ వేతనం చెల్లించడం జరుగుతుందన్నారు. ఈ నేపథ్యంలో గౌరవ వేతనం చెల్లించడానికి రూ.5.91 కోట్లు మొత్తాన్ని మంజూరు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసినట్లు మంత్రి ఫరూక్ తెలిపారు.

# డాక్టర్ మౌనిక కు రెండో స్థానం



**రాజమహేంద్రవరం,కలంకౌంటర్ :** ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ ఎన్నికల ఫలితాలలో తూర్పుగోదావరి జిల్లా ఆర్యవైశ్య మహాసభ వాణిజ్య విభాగం అధ్యక్షుడు నల్లమిల్లి సుబ్బారావు కోడలు డాక్టర్ బొల్లా మౌనిక 10,189. ఓట్లతో గెలిచిన వారిలో రెండవ స్థానం పొందారు.వివిధ వర్గాల ప్రముఖులు అభినందనలు తెలిపారు. ఆమె ప్రస్తుతము గౌరీపట్నం పి హెచ్ సి లో సివిల్ అసిస్టెంట్ సర్జన్ గా సేవలందిస్తున్నారు , కోవిడ్ లో సైతం సేవలు అందించారు. తూర్పుగోదావరి జిల్లా పి హెచ్ సి డాక్టర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ గా కూడా చేశారు, ఇటీవల పి హెచ్ సి వైద్యులకు పోస్ట్ గ్రాడ్యుయేషన్ సీట్ల విషయంలో గవర్నమెంట్ వారి తో డాక్టర్ల పక్షాన చర్చలు జరిపి విజయం సాధించారు, బొల్లా మౌనిక నిగర్వి , సహచర వైద్యులతో మంచి అవినాభావ సంబంధాలు కలిగి ఉండటం వలన ఈ విజయం సాధించారు.

# బీసీ గురుకులాల్లో బీసీ సంక్షేమ శాఖ వినూత్న కార్యక్రమం

## వ్యర్థాల నుంచి సంపద సృష్టిపై విద్యార్థులకు ప్రోత్సాహం - మంత్రి సవిత

**అమరావతి,కలంకౌంటర్ :** చదువులోనూ, క్రీడల్లోనూ అత్యుత్తమ ప్రతిభ చూపుతూ, పర్యావరణ పరిరక్షణలోనూ మేము సైతమంటూ భాగస్వాములవ్వడమే కాకుండా ఇంటి ముందు, ఇంటి లోపల వాడి పారేసిన ప్లాస్టిక్, పాత ఇనుము, కలప, వస్త్రాలతో పునర్వినియోగ వస్తువులను తయారు చేసి వావ్ అని అనిపించుకుంటున్నారు బీసీ గురుకుల విద్యార్థులు. విద్యార్థులను పర్యావరణ పరిరక్షణలో భాగస్వామ్యులను చేయడంతో పాటు వారిలో సృజనాత్మకతను వెలికితీసే వినూత్న కార్యక్రమానికి బీసీ సంక్షేమ శాఖ శ్రీకారం చుట్టింది. మహాత్మా జ్యోతి రావు పూలే బీసీ గురుకుల పాఠశాలల్లో లభ్యమయ్యే వ్యర్థాలతో కళాకృతులను విద్యార్థులతో తయారు చేసేలా వ్యర్థాల నుంచి సంపద కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఈ కార్యక్రమంలో భాగంగా వ్యర్థాలతో కళాకృతులు, పునర్వినియోగించుకునేలా వస్తువుల తయారీని ప్రోత్సహిస్తోంది. విద్యార్థుల్లో పర్యావరణ పరిరక్షణపై అవగాహన, ఐక్యత, జట్టు స్ఫూర్తి, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడమే ప్రధాన లక్ష్యంగా వావ్ కార్యక్రమాన్ని రూపొందించింది. రాష్ట్ర వ్యాప్తంగా 109 మహాత్మా జ్యోతిరావు పూలే బీసీ గురుకుల పాఠశాలలు ఉన్నాయి. బోధనలో, పరీక్షా ఫలితాల్లో బీసీ గురుకులాలు రాష్ట్రంలోని మిగిలిన ప్రభుత్వ విద్యా సంస్థల్లో కంటే అత్యుత్తమ ప్రతిభ కనబరుస్తున్నాయి. క్రీడల్లోనూ బీసీ గురుకుల విద్యార్థులు సత్తా చాటుతున్నారు. యోగాలో కూడా బీసీ గురుకుల విద్యార్థులు జాతీయ స్థాయిలో ప్రతిభ చాటారు. విద్యార్థి దశ నుంచే పర్యావరణ పరిరక్షణపై సామాజిక స్పృహ కలిగించడమే కాకుండా వారి సృజనాత్మకతను వెలికితీయాలని బీసీ సంక్షేమ శాఖాధికారులు నిర్ణయించారు. అదే సమయంలో గురుకుల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచేలా వ్యర్థాల నుంచి సంపదను వెలికితీసే (వావ్) కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. గురుకుల పాఠశాలల్లో ఉండే చిక్కీల రేపర్లు, ప్లాస్టిక్, పాత ఇనుము, కలపతో వివిధ రకాల కళాకృతులు, నిచ్చెనలు, కబోర్డులు, బ్యాగ్ లు, ఎండిన పువ్వుల రెక్కలతో ధూప్ స్టిక్స్, పాత దుస్తులతో ఫ్లోర్ మ్యాట్స్ వంటి వస్తువులను తయారు చేస్తున్నారు.



**ఒక్కో స్కూల్ ఒక్కో ప్రొడక్ట్..** వావ్ కార్యక్రమంలో భాగంగా వ్యర్థాలతో చేసిన వస్తువులు ఆకర్షణీయంగా ఉండడమే కాకుండా పునర్వినియోగించేలా విద్యార్థులు తయారు చేస్తున్నారు. ఇలా ఒక్కో గురుకుల పాఠశాల విద్యార్థులు ప్రత్యేకమైన వస్తువులు రూపొందించారు. ఎంజేపీ సింహాచలం పాఠశాల విద్యార్థులు ఎగ్ ట్రేస్, పాత బట్టలతో స్టడీ టేబుల్, కుర్చీలు తయారు చేశారు. పెనుకొండ ఎంజేపీ విద్యార్థులు ప్లాస్టిక్ బాటిళ్లు, మెటీరియల్ తో బర్డ్ ఫీడర్, పెద్దాపురం విద్యార్థులు కొబ్బరి వ్యర్థాలతో పెన్ స్టాండ్, కారాడ విద్యార్థులు చిక్కీ రేపర్లతో బ్యాగ్ లు, బాస్కెట్లు, కొత్తవలస విద్యార్థులు ప్లాస్టిక్ బాటిళ్లతో స్వాన్ మోడల్ గార్డెన్, లేపాక్షి విద్యార్థులు ప్లాస్టిక్, ఎలక్ట్రిక్ మెటీరియల్ తో షాండేలియర్ మోడల్ వంటి పునర్వినియోగ వస్తువులు రూపొందించారు.

**ఆకట్టుకున్న వాటర్ బాటిళ్లతో డ్రిప్ ఇరిగేషన్..** ప్లాస్టిక్ తో పర్యావరణ పరిరక్షణ ప్రమాదంలో పడింది. అదే ప్లాస్టిక్ ను వినియోగించి నీటిని పొదుపు చేసేలా, రైతులకు మేలు చేసేలా నార్పల విద్యార్థులు రూపొందించిన డ్రిప్ ఇరిగేషన్ సిస్టమ్ విశేషంగా ఆకట్టుకుంటోంది. వాడేసి పడేసిన వాటర్ బాటిళ్లను డ్రిప్ ఇరిగేషన్ సిస్టమ్ లో వినియోగించారు. మొక్కల పెంపకం సమయంలో గ్రిల్ ఏర్పాటు చేశారు. ఆ మొక్కకు ఆనుకుని ఓ కర్రకు మూడు వాటర్ బాటిళ్ల అడుగు భాగం తీసేసి, ఒకదానిపై ఒకటి అమర్చారు. ఆ బాటిళ్ల ద్వారా మొక్క మొదలులలో చుక్క చుక్క నీరు పడేలా ఈ సిస్టమ్ ను రూపొందించారు. వాటర్ బాటిళ్లతో తయారు చేసిన డ్రిప్ ఇరిగేషన్ వ్యవస్థతో నీరు ఆదా అవ్వడమే కాకుండా రైతుకు పెట్టుబడి భారం కూడా తగ్గనుంది.

**ప్లాస్టిక్ రహితంగా గురుకులాలు..** వావ్ కార్యక్రమంతో వ్యర్థాలు, ప్లాస్టిక్ అవశేషాలతో పునర్వియోగ వస్తువుల తయారీపై విద్యార్థులు దృష్టి సారించడంతో, వారి సృజనాత్మకతను వెలికి తీయడానికి అవకాశం కలిగిందని ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అభిప్రాయపడుతున్నారు. ముఖ్యంగా పర్యావరణ పరిరక్షణతో పరిసరాలు పరిశుభ్రంగా మారాయి. గతంలో చిక్కీ రేపర్లు, ఇతర ప్లాస్టిక్ వ్యర్థాలు గురుకులాల ఎక్కడిపడితే అక్కడ దర్శమిచ్చేవి. వావ్ కార్యక్రమంతో కళాకృతులు, పునర్వియోగ వస్తువులు తయారు చేయడంతో, పరిసరాలు ప్లాస్టిక్ రహితంగా మారాయి.

**పర్యావరణ పరిరక్షకులుగా బీసీ బిడ్డలు..** ప్లాస్టిక్, ఇతర వ్యర్థాలతో పర్యావరణంపై తీవ్ర ప్రభావం చూపుతోంది. పరిసరాలు కూడా అపరిశుభ్రంగా మారుతూ, దోమలు, ఇతర కీటకాలు వృద్ధి చెందుతూ మానవ ఆరోగ్యం ప్రమాదంలో పడుతోంది. ఈ నేపథ్యంలో పర్యావరణనానికి హాని కలుగకుండా వ్యర్థాలతో పునర్వినియోగ వస్తువుల తయారీపై బీసీ సంక్షేమ శాఖ దృష్టి సారించింది. వావ్ కార్యక్రమంలో బీసీ గురుకుల విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికితీసేలా పునర్వినియోగ వస్తువుల తయారీని ప్రోత్సహించింది. దీంతో రాష్ట్ర వ్యాప్తంగా బీసీ గురుకుల విద్యార్థుల అద్భుతమైన, అబ్బుర పరిచే రీతిలో పునర్వినియోగ వస్తువులు తయారు చేశారు. వాడిపడేసిన ప్లాస్టిక్ వ్యర్థాలు, పాత ఇనుము, కలప, వస్త్రాలతో ఇంటి ఆలంకరణ కళాకృతులు, వాటర్ బాటిళ్లతో డ్రిప్ ఇరిగేషన్, స్టడీ టేబుల్, కుర్చీలు రూపొందించి ఔరా అనిపించారు. పర్యావరణ పరిరక్షకులుగా ముందు నిల్చొని సమాజ హితానికి పునాదులు వేశారు.

# ఆధ్యాత్మిక సేవారత్న కు సన్మానం





**అన్నవరం,కలంకౌంటర్ :** ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షుడు , ఆధ్యాత్మిక సేవా రత్న అవార్డు తీసుకున్న సందర్భంగా అన్నవరం ఆర్యవైశ్య నిత్యాన్నదాన సత్రం అధ్యక్షుడు పేరూరి గాంధీ ని శ్రీ అఖిల భారత కాణిపాక క్షేత్ర ఆర్యవైశ్య అన్నపూర్ణ సత్రం తరపున సన్మానించిన దృశ్యం.

# సన్మానం



**అరుణాచలం,కలంకౌంటర్ :** ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షుడు , ఆధ్యాత్మిక సేవా రత్న అవార్డు తీసుకున్న సందర్భంగా అన్నవరం ఆర్యవైశ్య నిత్యాన్నదాన సత్రం అధ్యక్షుడు పేరూరి గాంధీ ని అరుణాచలం లో శ్రీ వాసవి శివ గంగ ట్రస్ట్ చైర్మన్ కనమర్లపూడి హరి తదితరులు సన్మానించిన దృశ్యం.

# ఆహ్వానం



**కృష్ణా జిల్లా/చల్లపల్లి,కలంకౌంటర్ :** కృష్ణా జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు సన్నిధి నాగ సాయి శ్రీనివాస్ (సాయి) చల్లపల్లి మండలం లో పర్యటించి ఈ నెల 22 న డాక్టర్ కొణిజేటి రోశయ్య విగ్రహావిష్కరణ మహోత్సవం ఆహ్వాన పత్రికలు అందజేశారు.కార్యక్రమం లో జిల్లా ఆర్యవైశ్య సంఘం చీఫ్ ఆర్గనైజర్ మానేపల్లి రఘురాం బాబు , జిల్లా ఆర్యవైశ్య సంఘం అభివృద్ధి కార్యక్రమాల కమిటీ చైర్మన్ కొల్లిపర సురేంద్రబాబు , రాజకీయ కమిటీ చైర్మన్ జల్లూరి ప్రసాద్ ( జె. పి) , మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు బొగ్గవరపు శ్రీనివాస్ మండల ఆర్యవైశ్య సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## కెనడా ప్రభుత్వం ప్రత్యేక దర్యాప్తు చేయాలి - టంగుటూరి రామకృష్ణ

**చెన్నై,కలంకౌంటర్ :** కెనడాలో వరల్డ్ ఆర్య వైశ్య మహాసభ వామ్ కెనడా వైస్ ప్రెసిడెంట్ (NRI) 08 ఫిబ్రవరి 2025 న గుర్తు తెలియని దుండగుల చేత తుపాకీ కాల్పుల్లో హత్య చేయబడటం అత్యంత అమానుషమైన, దిగ్భ్రాంతికరమైన ఘటనగా వరల్డ్ ఆర్య వైశ్య మహాసభ తీవ్రంగా ఖండిస్తున్నట్లు వామ్ అంతర్జాతీయ అధ్యక్షుడు టంగుటూరి రామకృష్ణ ఒక ప్రకటన లో తెలిపారు. ఈ దారుణ హత్య సంఘటన ప్రపంచవ్యాప్తంగా నివసిస్తున్న భారతీయులు, ముఖ్యంగా ఆర్య వైశ్య సమాజ భద్రతపై తీవ్ర ప్రశ్నార్థకాన్ని సృష్టిస్తోంది. శాంతియుతంగా జీవిస్తున్న ఒక సంఘ నాయకుడిని ఇలా హతమార్చడం మానవత్వంపై జరిగిన దాడిగా మేము భావిస్తున్నామన్నారు. కెనడా ప్రభుత్వం తక్షణమే ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేసి, ఈ కేసును అత్యున్నత ప్రాధాన్యతతో విచారించి, దోషులను గుర్తించి కఠిన శిక్షలు విధించాలని గట్టిగా డిమాండ్ చేస్తోంది.

ఈ ఘటనలో ఎలాంటి నిర్లక్ష్యం, ఆలస్యం సహించబోమని స్పష్టం చేస్తోంది.లిభారత ప్రభుత్వం ఈ ఘటనపై సీరియస్‌గా స్పందించి, కెనడా ప్రభుత్వంతో దౌత్య స్థాయిలో జోక్యం చేసుకుని, మృతుని కుటుంబానికి సంపూర్ణ న్యాయం, భద్రత, సహాయం అందేలా చర్యలు తీసుకోవాలని మనవి చేస్తోంది. వరల్డ్ ఆర్య వైశ్య మహాసభ ఈ సంఘటనను తీవ్రంగా ఖండిస్తూ, ఈ పోరాటంలో బాధిత కుటుంబానికి చివరి వరకూ అండగా నిలుస్తామని స్పష్టం చేశారు. మృతుని ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, వారి కుటుంబానికి మా ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## పేదల ఆరోగ్య పరిరక్షనే కూటమి ప్రభుత్వ లక్ష్యం - ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు

**కందుకూరు,కలంకౌంటర్ :** పేదల ఆరోగ్య పరిరక్షణకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు. మంగళవారం ఉదయం తన కార్యాలయంలో రూ55. మందికి రూ. 53.5 8 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ ,నేటికీ నియోజకవర్గంలోని 1089. మందికి సుమారు రూ. 9 కోట్ల రూపాయలు విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేయడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు , ఉపముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ ల సహాయ సహకారాలతో కోట్లాది రూపాయలను పేదల ఆరోగ్య పరిరక్షణకు కేటాయించడం గొప్ప పరిణామన్నారు.



## విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థితికి ఎదగాలి

### -బ్యాంక్ ఆఫ్ ఇండియా మేనేజర్ ఎస్ మహేంద్ర కుమార్



**కందుకూరు,కలంకౌంటర్ :** విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థితికి ఎదగాలని కందుకూరు బ్యాంక్ ఆఫ్ ఇండియా సీనియర్ మేనేజర్ ఎస్ మహేంద్ర కుమార్ అన్నారుఅన్నారు. మంగళవారం కందుకూరు పట్టణంలో బ్రాహ్మణ పాలెం నందు ఉన్న ప్రాథమిక పాఠశాలలో బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో సి ఎస్ ఆర్ ఫ్రెండ్స్ కింద విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్, వాటర్ బాటిల్స్ అందజేశారు. ఈ సందర్భంగా బ్రాంచ్ మేనేజర్ మహేంద్ర కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థితికి ఎదగాలని అన్నారు. విద్య ఒక్కటే జీవితాన్ని మార్చేస్తుందని అన్నారు. తమ బ్యాంకు సి ఎస్ ఆర్ నిధుల ద్వారా విద్యార్థులకు సేవ చేయడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ బ్రాంచ్ మేనేజర్స్ కే అనిల్ కుమార్, జి అనిల్ కుమార్, బ్యాంకు సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అన్నం సరిగా పెట్టడం లేదు సార్...

- మెనూ అసలు పట్టించుకోవడం లేదు
- ఎమ్మెల్యేకి ఫిర్యాదు చేసిన ఎస్సీ హాస్టల్ విద్యార్థులు
- వెంటనే స్పందించిన ఎమ్మెల్యే ఇంటూరి



**ఉలవపాడు, కలంకౌంటర్ :** ఉలవపాడులో మంగళవారం శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు ఎస్సీ హాస్టల్లో ఆకస్మికంగా హాస్టల్ తనిఖీ చేశారు. హాస్టల్లో విద్యార్థులు సరిగా అన్నం పెట్టలేదని, మెనూ సరిగా పాటించటం లేదని ఎమ్మెల్యే ముందు వాపోయారు.ఎందుకిలా చేస్తున్నారంటూ సిబ్బందిపై ఎమ్మెల్యే ఆగ్రహం చెందారు.మరోసారి తప్పు జరిగితే చర్యలు తప్పవని హాస్టల్ అధికారులకు వార్నింగ్ ఇచ్చారు.ఎమ్మెల్యే సార్ ! మా హాస్టల్లో భోజనం సరిగా పెట్టడం లేదు. చాలీచాలకుండా పెడుతున్నారు. మా వార్డెన్, మెనూ పట్టించుకోవడం లేదు. ఒకసారి మాట్లాడండి సార్... అంటూ ఉలవపాడు లోని ప్రభుత్వ ఎస్సీ బాలుర హాస్టల్ విద్యార్థులు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుకు ఫిర్యాదు చేశారు. ఉలవపాడులో ఓ కార్యక్రమంలో పాల్గొనేందుకు మంగళవారం మధ్యాహ్నం ఎమ్మెల్యే వెళ్లారు. జడ్పీ హైస్కూల్లో సభ అనంతరం, విద్యార్థులు ఎమ్మెల్యే దగ్గరకు వెళ్లి కంప్లైంట్ చేశారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే నాగేశ్వరరావు పిల్లలను వెంటబెట్టుకుని పక్కనే ఉన్న హాస్టల్ లోకి హఠాత్తుగా వెళ్లారు. పిల్లల ముందే వార్డెన్, వంట మనిషిని నిలదీశారు. మెనూ సరిగా ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. గతంలో కూడా ఇలాంటి ఫిర్యాదులే వచ్చాయని, అయినప్పటికీ మార్పు రాలేదని సీరియస్ అయ్యారు. ఈసారికి క్షమించి వదిలేస్తున్నాను, మరోసారి ఇలాంటి ఫిర్యాదు వస్తే ఊరుకునేది లేదు. చర్యలు కఠినంగా ఉంటాయి అంటూ హాస్టల్ సిబ్బందికి గట్టి వార్నింగ్ ఇచ్చారు. దీంతో పిల్లలు ఎమ్మెల్యే స్పందన పట్ల విద్యార్థులు సంతోషం వ్యక్తం చేశారు. గత ఏడాది ఇదే హాస్టల్ ను ఎమ్మెల్యే నాగేశ్వరావు సందర్శించగా, స్లాబ్ ఉరుస్తున్న సంగతిని పిల్లలు ఆయన దృష్టికి తీసుకొచ్చారు. తర్వాత ఎమ్మెల్యే ప్రత్యేక శ్రద్ధ తీసుకొని, స్లాబును బాగు చేయించారు. మంగళవారం హాస్టల్ పరిశీలనలో ఈ విషయాన్ని ఎమ్మెల్యే ప్రస్తావించారు.

# బ్రాహ్మణులు ఆర్థికంగా బలోపేతం అయ్యేందుకు ప్రభుత్వపరంగా సహకరిస్తాం - రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర




**మచిలీపట్నం,కలంకౌంటర్ :** నిరుపేద బ్రాహ్మణులు ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ కోపరేటివ్ క్రెడిట్ సొసైటీ పథకాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా బలోపేతం అవ్వాలని రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ కోపరేటివ్ క్రెడిట్ సొసైటీ ద్వారా వ్యాపారం చేసుకుని బ్రాహ్మణులు ఆర్థికంగా బలోపేతం అయ్యేందుకుగాను వ్యాపారం నిమిత్తం రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర, జిల్లా కలెక్టర్, డీకే బాలాజీ, బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్, పి. వి. ఫణి కుమార్, బ్రాహ్మణ కోపరేటివ్ క్రెడిట్ సొసైటీ విజయ వాడ బ్రాంచ్ మేనేజర్, గోర్తి శ్రీనివాస్ లు లబ్ధిదారుడు జొన్నలగడ్డ మిధున శ్రీ కు 5 లక్షల రూపాయల చెక్కును మంగళవారం అందజే శారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ బ్రాహ్మణులు వ్యాపారం చేసుకుని ఆర్థికంగా బలోపేతం అయ్యేందుకుగాను ప్రభుత్వపరంగా ఏర్పడిన ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ కోపరేటివ్ క్రెడిట్ సొసైటీ ద్వారా లోన్లు ఇప్పించి నిరుపేద బ్రాహ్మణులను ఆర్థికంగా బలోపేతం చేస్తాం అన్నారు. బ్రాహ్మణ కోపరేటివ్ క్రెడిట్ సొసైటీ ద్వారా అరుంధతి సూక్ష్మ రుణ పథకం, వశిష్ట సూక్ష్మ రుణ పథకం, అర్చకమిత్రా పథకం, పురోహిత మిత్ర పథకం, బ్రాహ్మణ ఎంప్లాయిస్ కు పర్సనల్ లోన్స్, ఆస్తి తనక రుణములు, ప్రాజెక్టు ఫైనాన్స్ రుణాలు, ఉన్నత విద్య కోసం రుణాలు ఇలా అనేక రకాల పథకాలతో బ్రాహ్మణుల ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వపరంగా ఏర్పడిన బ్రాహ్మణ కోపరేటివ్ క్రెడిట్ సొసైటీ ద్వారా రుణాలు అందిస్తూ నిరుపేద బ్రాహ్మణులను ఆర్థికంగా బలోపేతం చేయడం జరుగుతోంది అన్నారు. బ్రాహ్మణుల ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది అన్నారు. బ్రాహ్మణులకు ఎప్పుడు ఏ సమస్య వచ్చినా అండగా ఉంటామని మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకుడు, గొర్రెపాటి గోపీచంద్, జనసేన మచిలీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్, బండి రామకృష్ణ, తెలుగుదేశం పార్టీ మచిలీపట్నం నగర అధ్యక్షుడు, లో గిశెట్టి వెంకటస్వామి, 39 వ డివిజన్ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్, కట్ట అంజిబాబు, మార్కెట్ యార్డ్ డైరెక్టర్, చోడవరపు లక్ష్మీప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

# సైనికుల త్యాగాలతో దేశం సురక్షితం

- వారి సేవలకు బిగ్ సెల్యూట్
- తీర ప్రాంత పరిరక్షణలో సీఐఎస్ఎఫ్ పాత్ర కీలకం
- దేశ సమగ్రతను కాపాడుదామని పిలుపునిచ్చిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు
- సైనికుల సాహస యాత్రను ప్రశంసించిన ఎమ్మెల్యే
- సీఐఎస్ఎఫ్ సైకిల్ యాత్రకు ఉలవపాడులో అపూర్వ స్వాగతం




**కందుకూరు,కలంకౌంటర్ :** వందేమాతర గీతం 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంలో... దేశ ఐక్యతను చాటుతూ 130 మంది సిఐఎస్ఎఫ్ జవాన్ల ఆధ్వర్యంలో చేపట్టిన కోస్టల్ సైక్లోథాన్ మంగళవారం మధ్యాహ్నం ఉలవపాడుకు చేరుకుంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుతో పాటు అధికారులు, నాయకులు, ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి సైనికులకు ఘన స్వాగతం పలికారు. విద్యార్థుల కోలాటం నడుమ... ప్రతి ఒక్కరికి పుష్పగుచ్ఛాలు అందిస్తూ హృదయపూర్వక స్వాగతం పలికారు. ఈ సందర్భంగా స్థానిక జడ్పీ హైస్కూల్లో జరిగిన సభలో ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ... దేశంలోని అన్ని ప్రాంతాలను కలుపుతూ 6,500 కిలోమీటర్ల దూరం సైకిల్ యాత్రకు పూనుకోవడం పెద్ద సాహసమని అన్నారు. దేశ ఐక్యతను చాటిచెప్పేలా యాత్ర నిర్వహిస్తున్నందుకు అభినందనలు తెలియజేశారు. సముద్ర మార్గం ద్వారా ఉగ్రవాదులు ముంబైలోకి ప్రవేశించి మారణ హోమానికి పాల్పడిన విషయాన్ని ఎమ్మెల్యే నాగేశ్వరరావు గుర్తుచేస్తూ... దేశ భద్రత విషయంలో మోడీ ప్రభుత్వం మరింత కట్టిన చర్యలు తీసుకుంటుందని అన్నారు. ప్రజలంతా సురక్షితంగా, ప్రశాంతంగా జీవనం గడపటానికి... సైనికుల త్యాగాలే కారణమన్నారు. విద్యార్థులు చిన్నప్పటి నుంచే దేశభక్తిని పెంపొందించుకొని, దేశ సేవలో భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సి ఐ ఎస్ ఎఫ్ ఎస్ డి ఎస్ సి షార్ శ్రీహరికోట సీనియర్ కమాండెంట్ ఎస్. హెచ్ సంజీట్ కుమార్, కందుకూరు డివిజనల్ పోలీస్ అధికారి సి. హెచ్ వి.బి సుబ్రహ్మణ్యం, డాక్టర్ సునీల్ కుమార్ సిఎంఓ, సిఐఎస్ఎఫ్, మరియు సిఐఎస్ఎఫ్ అధికారులు మండల తహసిల్దార్ టి. శ్రీనివాసులు, మండల ఎంపీడీవో బి సురేష్, కూటమి పార్టీ నేతలు, ప్రజలు మహిళలు పాల్గొన్నారు..




# అర్హులైన ప్రతి ఒక్కరికీ ఎక్రిడేషన్ మంజూరు చేస్తున్నాం - జిల్లా కలెక్టర్ డి కే బాలాజీ




**మచిలీపట్నం,కలంకౌంటర్ :** అర్హులైన ప్రతీ ఒక్కరికీ అక్రిడిటేషన్ మంజూరు చేస్తున్నామని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ తెలిపారు. మంగళవారం జిల్లా కలెక్టర్ నగరంలోని వారి చాంబర్ లో వారి అధ్యక్షతన జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అర్హులైన జర్నలిస్టులందరికీ ప్రభుత్వ జీవో నెం. 84 లోని నిబంధనల ప్రకారం 308 మందికి అక్రిడిటేషన్లు మంజూరు చేశామన్నారు. ఇంకా అర్హత ఉన్న పాత్రికేయులు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్న వారికి, వివిధ కారణాలతో పెండింగ్లో ఉన్న దరఖాస్తులను పరిశీలించి ఈనెల 24వ తేదీన జరిగే మూడో విడత సమావేశంలో అక్రిడిటేషన్లు మంజూరు చేయడానికి చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ తెలిపారు. అక్రిడిటేషనులు మంజూరు కానీ పాత్రికేయులు వారి అర్హతకు సంబంధించి ఆధార పత్రాలు, అనుబంధ పత్రాలు జతపరచి మరల సమర్పించిన యెడల పరిశీలించి అక్రిడిటేషనులు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులుగా ఉన్న వివిధ జర్నలిస్టు సంఘాల సభ్యులు, మీడియా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.


# కోర్టు ఉద్యోగి కుటుంబానికి న్యాయశాఖ అండగా ఉంటుంది - కృష్ణా జిల్లా జడ్జి జి. గోపి

**మచిలీపట్నం,కలంకౌంటర్ :** కృష్ణాజిల్లా న్యాయశాఖ పరిధిలోని ఉయ్యూరు న్యాయస్థానంలో రికార్డు అసిస్టెంట్ గా పని చేస్తూ సోమవారం రోడ్డు ప్రమాదంలో మరణించిన ఆళ్ళ జగన్ మోహన్ రావు (40) మృతదేహానికి మంగళవారం కృష్ణా జిల్లా జడ్జి జి గోపి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. న్యాయ శాఖలో అంకితభావంతో పనిచేసిన ఆళ్ల జగన్మోహన్రావు చిన్న వయసులో మరణించడం బాధాకరమని జిల్లా జడ్జి అన్నారు. దివంగత జగన్మోహన్రావుకు భార్య, చిన్న పిల్లలు ఇద్దరు ఉండటం బాధాకరమని న్యాయశాఖ పరంగా కుటుంబానికి అండగా ఉంటామని జిల్లా జడ్జి తెలియజేశారు. త్వరలో మరణించిన ఉద్యోగి భార్యకు న్యాయ శాఖలో ఉద్యోగం ఏర్పాటు చేస్తామని ఆయన అన్నారు. కృష్ణాజిల్లా న్యాయ సేవాధికారి సంస్థ కార్యదర్శి రామకృష్ణయ్య ,న్యాయశాఖ సిబ్బంది జిల్లా అధ్యక్షులు అడుసుమిల్లి వేణు, మాజీ మంత్రి పేర్ని నాని, మచిలీపట్నం బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు లంకిశెట్టి బాలాజీ, జనసేన పార్టీ నగర ఇన్చార్జ్ బండి రామకృష్ణ, జనసేన పార్టీ నగర అధ్యక్షులు గడ్డం రాజు జోడు గుడులు చైర్మన్ దేవనూరు వీరబాబు తో పాటు జిల్లాలో వివిధ కోర్టులకు చెందిన సిబ్బంది జగన్మోహన్రావు కు ఘనంగా నివాళు లర్పించారు

# పాకల బీచ్ ఫెస్టివల్ ను విజవంతం చెయ్యండి - ఎమ్మెల్యే ఇంటూరి, దామచర్ల సత్య



**కందుకూరు,కలంకౌంటర్ :** ఈనెల14,15వ తేదీల్లో ప్రభుత్వం నిర్వహించే పాకల బీచ్ ఫెస్టివల్ ను విజయవంతం చేయాలని కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు, మారీ టైం బోర్డ్ చైర్మన్ దామచర్ల సత్య పిలుపునిచ్చారు. మంగళవారం కందుకూరులో బీచ్ ఫెస్టివల్ అవగాహన కోసం కోటారెడ్డి సర్కిల్ వద్ద నుంచి ఎన్టీఆర్ సర్కిల్ వరకు అధికారులు, విద్యార్థులు, కూటమి నాయకులు ప్రజలతో కలిసి టు కే రన్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన పాకల తీర ప్రాంతంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు బీచ్ ఫెస్టివల్ ఏర్పాటు చేయడం ఎంతో సంతోషకరమైన విషయమని అన్నారు. ప్రతి ఒక్కరూ తమ తమ వ్యాపార ఉద్యోగాల్లో నిరంతరం కష్టపడుతూ ఉంటారని, ఇలాంటి ఫెస్టివల్స్ ను కుటుంబ సభ్యులతో సందర్శించి ఆహ్లాదంగా ఉల్లాసంగా ఉండాలని ఎమ్మెల్యే ఇంటూరి, దామచర్ల సత్య ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ డి హిమవంశీ, డి.ఎస్.పి సిహెచ్ వి బాలసుబ్రమణ్యం, జడ్పీ సీఈవో చిరంజీవి, మున్సిపల్ కమిషనర్ కే అనూష, ఎంపీడీవో తదితర సిబ్బంది, కూటమి నాయకులు ప్రజలు విద్యార్థులు పాల్గొన్నారు.




Printed,Published and owned by Chitta Vasavidevi Printed at Rama Offset Printers, 7th ward, Ponnuru, Guntur District-522 124 Andhra Pradesh and Published at 7th ward, Ayyappa Nagar, Ponnuru-522 124, Guntur District. Andhra Pradesh. Editor : Chitta Vasavidevi. RNI No.APTEL/2016/69464, Phone No.9346935672, kalamcounter@gmail.com